

సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 09, జూన్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం






# 'ప్రైవేటు' దోపిడీ

- ప్రైవేటు పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు షురూ
- హెూల్‌సేల్ రేట్లకు పుస్తకాలు కొనుగోలు..... ఎమ్మార్పీకి విక్రయాలు.
- కనిపించని ఫీజు నియంత్రణ కమిటీలు
- అధికారులు పట్టించుకోవాలని... తల్లిదండ్రుల



ఖమ్మం, సూర్య బ్యూరో

విద్యా సంవత్సరం మొదలవగానే ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థులను దోపిడీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అడ్మిషన్ తీసుకోగానే తమ పాఠశాలలోనే పుస్తకాలు, యూనిఫారాలను విక్రయిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో అనేక ప్రైవేటు పాఠశాలల్లో ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2 లో..

## రైతులకు నాణ్యమైన విత్తనాలు
# అందించడమే లక్ష్యం

అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు



2 లో..



## రామోజీ రావు పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, (సూర్య బ్యూరో)బీఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు పార్థివ దేహానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు

# మంత్రి తుమ్మలను కలిసిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు



2 లో..

# మొదట విడతలో ఇళ్లు...! రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..!!

- కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సూర్య బ్యూరో/కూసుమంచి మేజర్ న్యూస్: అర్హులైన పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు....రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



2 లో..

# మొదట విడతలో ఇళ్లు...!రెండో విడతలో ఇళ్ల స్థలాలు ఇస్తాం..!!







కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, భగత్ వీడు తండా, మంగళి తండా, ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట, గోరిలపాడు తండా, హిరామాన్ తండా, పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, మల్లేపల్లి, గట్టు సింగారం, గంగబండ తండా, లింగారం తండా, కోక్యా తండా, లోక్యా తండా, నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఇన్ని సంవత్సరాల్లో ఏ సభ్యుడికి రాని మెజారిటీ రఘురాం రెడ్డి కి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలన్ని పరిష్కరిస్తానన్ని హామీ ఇచ్చారు. గడిచిన పది సంవత్సరాల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రేషన్ కార్డు,ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు తన సొంత ఇల్లు కాబట్టి అక్కడి ప్రజలు ఇచ్చిన పదవితో వారందరి కోరికలు తీరుస్తానన్నారు.రాబోయే మూడు సంవత్సరాల్లోపే పాలేరులోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. అతి కొద్ది రోజుల్లోనే అర్హులైన వారందరికీ తీపి కబురు అందుతుందని తెలిపారు.ఉచిత కరెంటు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసి వాటిలో పేదలకు ఇళ్ళు నిర్మాణం చేస్తామని తెలిపారు. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంత్రి తో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు

సూర్యప్రతినిధి ఖమ్మంహైదరాబాద్ సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి చేనేత సహకార సంఘాల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు చేనేత సహకార సంఘాలులోని వస్త్ర నిలువలను ఖరీదు చేయవల్సిందిగా ఇప్పటివరకున్న బకాయిలను త్వరితగతిన చెల్లించాలని మంత్రి కి విన్నవించారు. అలాగే నేతన్న భీమా, పావలా వడ్డీ, జి.యస్టి బకాయిలు త్వరితగతిన చెల్లించాలని అంతే కాకుండా క్యాష్ క్రెడిట్, చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేయాలని 65 సంవత్సరములలోపు మరణించిన చేనేత కార్మికులకు ఎక్స్ గ్రేషియా 5 లక్షల భీమా చెల్లించాలని మంత్రి ని కోరడం జరిగింది.

మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత కార్మికులని పట్టించుకోలేదని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత కార్మికులకు దీర్ఘకాలిక లబ్ధి చేకూర్చే పథకాల కోసం చర్యలు తీసుకుంటున్నామని, చేనేత కార్మికులకు 365 రోజులు చేతినిండా పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నీ ప్రభుత్వ శాఖల వారు టెస్కో ద్వారా వస్త్రములను కొనుగోలు చేయుటకు జీవో నెంబర్.1, 11.03.2024 తేదీన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలిపారు.ఇట్టి ఆదేశాల ప్రకారం టెస్కో నుండి దీని ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఇప్పటికే 255 కోట్ల విలువైన ఆర్డర్లు టెస్కోకు వస్త్ర సరఫరా కోసం ఆర్డర్లు రావడం జరిగిందని, టెస్కో నుండి వస్త్ర సరఫరాకు సంఘాలకు ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని దీని వల్ల చేనేత కార్మికులకు చేతినిండా పని దొరకుతుంది అని మంత్రి తెలిపారు.గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి విడుదల చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గత ప్రభుత్వము 10% యార్న్ సబ్సిడీ పథకాన్ని కేబినెట్ ఆమోదం లేకుండా ప్రవేశ పెట్టడం వల్ల నిధులు విడుదల కాలేదన్న విషయాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ 33.23 కోట్ల రూపాయలు 10% యార్న్ సబ్సిడీని టెస్కో నిధుల నుండి విడుదల చేయడం జరిగిందన్నారు. పని చేస్తున్న ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో ఉత్పత్తి అయ్యే వివిధ రకాల వస్త్ర ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంఘాలు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా మరియు మార్కెట్లో పోటీ పడే విధంగా నాణ్యమైన వస్త్రములను ఉత్పత్తి చేయాలని కోరారు. నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత కార్మికుల మరియు మర మగ్గాల కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. తాత్కాలిక ప్రయోజన కంటే దీర్ఘకాలిక లబ్ది చేకూర్చే విధంగా కార్మికులందరికి నిరంతరము ఉపాధి కలిగేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు.

## రామోజీరావు మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ...

ఖమ్మం, (సూర్య బ్యూరో):మీడియా రంగంలో విలువలతో కూడిన నూతన ఒరవడికి, ఎన్నో సంస్కరణలకు ఆద్యుడు రామోజీరావు అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని అన్నారు.రామోజీ రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు








హోల్‌సేల్ రేట్లకు పుస్తకాలు, నోట్‌పుస్తకాలను కొనుగోలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వాటిని ఎమ్మార్పీ రేట్లకు విక్రయిస్తు తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారు. ఒక తరగతికి ఒక విద్యార్థికి కావలసిన పుస్తకాలు ఇంత రేటు పని కేటాయిస్తూ.... వారు చెప్పిన రేటుకి పుస్తకాలు కొనాలని తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు.గత విద్యాసంవత్సరం ఒక్కో తరగతికి సుమారు రూ. 6 వేల నుంచి 8 వేలు ఉన్న పుస్తకాల ధరలు ఈ విద్యాసంవత్సరం రూ. సుమారు 7వేల నుంచి రూ.11 వేల వరకు పెరగనున్నాయి. ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఎక్కడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ప్రతి ప్రైవేటు పాఠశాలలో నోటీసు బోర్డులపై పాఠశాల ఫీజుతో పాటు పరీక్ష ఫీజును ప్రదర్శించాల్సి ఉన్నా అది అమలుకావడంలేదని ఘాటుగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలలు అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

### ఎఅడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు.

ఖమ్మం, సూర్య బ్యూరో..రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు సమిష్టిగా పనిచేయాలని అడిషనల్ డీసీపీ లా%ఱ%ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శనివారం వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులందరితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు మాట్లాడుతూ... నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేస్తే ఆర్థికంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయ్యే ప్రమాదం వుంటుంది కాబట్టి నకిలీ విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.

వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, కృత్రిమ కొరత సృష్టించి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకొవాలని సూచించారు.

జిల్లాలో ఎక్కడ కూడా విత్తనాల కొరత లేదనే విషయాన్ని రైతులకు భరోసా కల్పిస్తూ..రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో ఏడు చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించి, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు.

మార్కెట్ లో టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుండాలని పెర్కొన్నారు. అలాగే తనిఖీల సమయంలో వీడియోగ్రాఫీ చేయడం ద్వారా ఎవిడెన్స్ / అధారంగా వుంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఏడిఏలు శ్రీనివాస్ ,నరసింహారావు, విజయచందర్, కరుణశ్రీ,శ్రీనివాస్ రెడ్డి, ఏవో కిషోర్, సిఐ స్వామి పాల్గొన్నారు.

## రామోజీ రావు మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం.



ఖమ్మం, సూర్య బ్యూరో ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీ రావు గారి మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు. తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు గారు చిరస్మరణీయులన్నారు.పత్రిక, టీవీ, సినిమా తదితర రంగాల్లో రామోజీరావు గారు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు జాతికి గర్వకారణమన్నారు.శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించారు.

# జమలాపురం గ్రామస్తుల అవసరాలపై మక్కువను చాటిన తుళ్లూరి దంపతులు... దాతృత్వమే వారి ఉన్నతికి సోపానం.




**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** మండల పరిధి లోని జమలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దైవ మందిరాలకు ఖమ్మం పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త జమలా పురం గ్రామవాసితుళ్ళూరి కోటేశ్వరరావు,నిర్మల కుమారి దంపతులు శనివారం పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు. జమలాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సిఎస్ఐ చర్చి నిర్మాణానికి షుమారు 10లక్షల విలువల ఐరన్,సిమెంట్, గ్రావెల్ మెటీరియల్ ను సంఘస్థులకుఅందించారు.ఎస్టీ కాలనీలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ మందిర నిర్మాణానికి 5 లక్షల రూపాలయాల నగదును ఆలయ కమిటీకి అందజేశారు.తండాలో సేవాలాల్ కోలాట నృత్య సమాజానికి కోలాట దుస్తులను వితరణ చేశారు.నూతన దుస్తులతో బంజారాల ఉత్సాహంగా కోలాట నృత్యం చేశారు. గ్రామస్థులు అవసరాలను కాదనకుండా గ్రామస్థుల కోసం,గ్రామాభివృద్ధి కోసం కాదనకుండా సాయం చేయడానికి ముందుండే ఉదార స్వభావం గల తుళ్ళూరి దంపతులను గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగాఎస్టి కాలనీ వాసులు శాలువాలతో వారిని సత్కరించారు. పుట్టి పెరిగిన గ్రామానికి ఏ అవసరమొచ్చిన పిలవగానే ముందుకొచ్చే తుళ్ళూరి కోటేశ్వరరావు,నిర్మల కుమారి దంపతులు జమలాపురం గ్రామస్థులు కావడం తమ అదృష్టమని పలువురు గ్రామస్థులు కొనియాడారు.

**ఆధ్యాత్మిక చైతన్యంతోనే సామాజిక అభివృద్ధిలి... నిర్మల కుమారి**

ఆధ్యాత్మికత చైతన్యం ఎంతో శక్తి వంతమైనదని, ఇది వ్యక్తుల మానసిక, శారీరక,సామాజిక శ్రేయస్సుకు దోహదపడు తుందని తుళ్ళూరి ఫౌండేషన్ ఛైర్పర్సన్ తుళ్ళూరి నిర్మల కుమారి అన్నారు.సమాజంలో వ్యక్తుల సత్ప్రవర్తన వారి ఆధ్యాత్మిక చైతన్యం పైనే ఆధారపడి ఉంటుందని ఆమె పేర్కొన్నారు.అందుకే ఆలయాలు,ప్రార్ధనా మందిరాల నిర్మాణాలకు ఆర్థిక సాయం చేయడానికి మక్కువ చూపుతున్నా మన్నారు.ఏ కులమైన, మతమైనా,ఆచారమైనా భక్తి భావంతోనే మిలితమై ఉంటుందని,దేవునిపై విశ్వాసమున్న ప్రతి వ్యక్తి మరొక వ్యక్తి పట్ల ప్రేమ,క్షమ,కరుణ,దయతో మెలగాలన్నారు.అప్పుడే సమాజంలో పగలు, ప్రతికారాలు,ద్వేషాలు పోయి సోదరభావం పెరుగుతుందన్నారు. ప్రస్తుత కాలానికి,రాబోయే ముందు తరాలకు ఇది అవసరమన్నారు. ఆలయాలు,ప్రార్ధనా మందిరాలు ఆధ్యాత్మిక సోపానంగావెల్లివిరియాలని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.నాకు పుట్టినిల్లు,మెట్టినిల్లు జమలాపురం కావడంతో గ్రామంపై మక్కువ ఎక్కువని,చిన్నతనం నుండి గ్రామమమే కుటుంబంగా పెరిగామని, తన తండ్రి మూల్పూరి జగపతిరావు కూడా ఎప్పుడు గ్రామం గురించి ఆలోచించేవారిని గ్రామంలోని అన్ని వర్గాల వారికి అండగా ఉండేవారని ఇంత పెద్ద కుటుంబానికి అన్ని విధాలా అండగా మా కుటుంబం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి శివకుమారి,నన్నపనేని రామారావు,వీరమాచినేని వెంకటకృష్ణారావు,బుక్య బాలాజీ,సుఖవాసి రమేష్, మేడ భానుప్రతాప్, వెంకట్రామిరెడ్డి,అంకిరెడ్డి,చర్చి సంఘస్థులు,ఎస్టీ కాలనీ వాసులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామోజీ రావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):తెలుగు పత్రికా దిగ్గజం, ఈనాడు గ్రూప్స్ అధినేత, పద్మవిభూషణ్ గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు పత్రికా, మీడియా, వ్యాపార రంగాలకు తీరని లోటని అన్నారు.తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను, తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావు కి దక్కుతుందని ఒక సందేశంలో పేర్కొన్నారు. రామోజీరావు తెలుగువారి కీర్తిని దేశ స్థాయిలో చాటిన వ్యక్తిగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కొనియాడారు. రంగం ఏదైనా విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రిక నిర్వహణ ఒక సవాల్ అనుకునే పరిస్థితుల్లో ఐదు దశాబ్దాల పాటు ఈనాడు పత్రికను నెంబర్ వన్ స్థానంలో నడపడం, ఈటీవీ స్థాపనతో టీవీ మీడియా రంగానికి దశాదిశా చూపిన దార్శనికుడు రామోజీరావు అని అన్నారు.అక్షర వీరుడు రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రామోజీరావు మృతి పట్లప్రముఖులు సంతాపం



వైరా.సూర్యమేజర్ న్యూస్:దివంగత నేత రామోజీ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మరణ వార్త రాష్ట్రానికి దేశానికి తీరని లోటు అని వైరా లయన్స్ క్లబ్ రాజకీయ ప్రముఖులు ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు రామోజీరావు చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి దేశంలోనే ఒక ఉన్నతమైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడని ఈనాడు ను స్థాపించి పాత్రికేయుల విలువను పెంచిన వ్యక్తిగా మార్గదర్శిని స్థాపించి నమ్మకానికి మారుపేరుగా నిలిచారని ప్రియా పచ్చళ్ల ద్వారా ఎన్నో రుచులను అందరికీ పరిచయం చేశారని తన అక్షరాల ద్వారా ఎంతో మందిని మేల్కొల్పారని అతని యొక్క జీవితం ఎంతోమందికి ఆదర్శమని నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడాలని ఎన్నో కష్టాలు ఎన్నో నష్టాలను ఎదుర్కొని పోరాడే మనస్తత్వం కలిగిన వ్యక్తి అని ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడని పలువురికి ఉపాధి కల్పించిన వ్యక్తి అని వారి లోటును ఎవరు తీర్చలేరని తప్పు చేసిన ఎవరినైనా నిలదీసే వ్యక్తి అని దేశస్థాయిలో అత్యున్నతమైన అవార్డులను పొందిన వ్యక్తిగా పత్రిక అధిపతిగా పారిశ్రామికవేత్తగా గుర్తింపు తెచ్చుకున్నారని రామోజీ ఫిలిం సిటీ స్థాపనతో సినీ రంగంలో అంతర్జాతీయ స్థాయి పెంచిన మార్గదర్శి రామోజీరావుని మధ్య తరగతి కుటుంబాలో పొదుపు ఆవశ్యకతకు పునాదులు వేసిన మార్గదర్శని కళా రంగానికి ఎనలేని సేవ చేసినారని వారు కొనియాడినారు. వ్యవసాయంలో ఆధునిక సాగు పద్ధతులు కోసం అన్నదాత మ్యాగజైన్ స్థాపించారని ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎంతోమందికి ఆవాసాలను ఏర్పాటు చేయించారని వారు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు సంతాపం తెలియజేసిన వారిలో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ వైరా క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు జిఎంటి కోఆర్డినేటర్ యు శ్యాంబాబు రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు చింతలపూడి వెంకటేశ్వరరావు చింతనిప్పు వెంకటయ్య మిట్టపల్లి నాగి కొమిరిశెట్టి శ్రీధర్, మాదినేని సునీత. సయ్యద్.అతావుల్లా.వై. బుచ్చి రామారావు. కొత్త వెంకటేశ్వర రావు వివిధ పార్టీ నాయకులు కట్ల రంగారావు చెరుకూరి కిరణ్ పొదిలి హరినాథ్ ఎడ్లపల్లి వీరయ్య షేక్ పాషా.తదితరులు ఉన్నారు.

## వృద్ధురాలు మృతి



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూన్ 8 :పట్టణంలో విద్యానగర్ కాలానీకి చెందిన మేకా కాంతమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో మృతి చెందారు. ఈమెకు కుమారులు 5 గురు ఉన్నారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, చరవాణి ద్వారా ఆమె భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు . అందులో బాగంగా, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు ,అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు, పాలెపు రామారావు , జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, కల్లూరు సొసైటీ అధ్యక్షులు, బోబోలు లక్ష్మణరావు, సీనియర్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కరరావు, పెడకంటి రామకృష్ణ, ఎలక్ట్రిషన్ జిల్లా అధ్యక్షులు, మండల ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దర్నాసి బాలరాజు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా అవధూతేంద్రుని ఆరాధన ఉత్సవాలు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన కామేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సద్గురు అవధూతేంద్ర సరస్వతి స్వామి 49వ ఆరాధన ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి ఈ సందర్భంగా స్వామివారి పాదపూజ అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి హరే రామ నామాన్ని సులభ శైలిలో విశ్వ వ్యాప్తంగా చేసిన సేవలను వివరించారు అనంతరం 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం భగవన్నామ సంకీర్తన శ్రీమతి సద్గుణ గారిచే భగద్గీత పారాయణంనిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టు పర్తి శివాజీ అర్చకులు నరసింహ శర్మ నాగభూషణరావు సైదులు హనుమంతరావు రమేష్ నాగేష్ తిరుపతయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## అనుమతులు లేకుండా బీఎస్ఎన్ఎల్ పనులు

### రోడ్డు తవ్వకాల పై మండిపడ్డ ఆర్అండ్బ ఎస్ఈ అనుమతులు వచ్చే వరకు పనులు నిలిపివేత

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అనుమతులు లేకుండా ఆర్అండ్బ రహదారి ని తవ్వకాలు చేపడుతుండటంతో శాఖ ఎస్.ఈ.శ్యామ్ ప్రసాద్ మండిపడ్డారు. అనుమతులు వచ్చే వరకు పనులు చేయవద్దని పనులు నిలిపివేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం నుంచి రాజేశ్వరపురం వరకు బీఎస్ఎన్ఎల్ పైపులైన్ పనులు వేసేందుకు సదరు కాంట్రాక్టర్ జెసీబీలతో రహదారి ని తవ్వకాలు చేపట్టారు.విషయం తెలుసుకున్న ఆర్అండ్బి ఎస్.ఈ.శ్యామ్ ప్రసాద్ నేలకొండపల్లి, కోనాయిగూడెం గ్రామాల మధ్య జరుగుతున్న పనులను శనివారం పరిశీలించారు.రహదారి ని ఇష్టానుసారంగా తవ్వకాలు పట్ల అగ్రహం వ్యకం చేశారు. అనుమతులు లేకుండా ఎలా తవ్వకాలు చేపట్టారని మండిపడ్డారు.వెంటనే పనులు నిలిపివేయాలని ఆదేశించారు.అనుమతులు వచ్చిన తర్వాత రహదారి భవనాల శాఖ అధికారులు మార్కింగ్ ఇచ్చిన తర్వాతనే తవ్వకాలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. నేలకొండపల్లి రాజేశ్వరపురం గ్రామాల మధ్య చేపట్టిన తవ్వకాలను పరిశీలించారు. పనులు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఆర్ అండ్ బి.జే.దేవేందర్



# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలి

**– బీసీ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**

**–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిందన్నారు. విద్య, ఉద్యోగ,రాజకీయ రంగాలలో బీసీ రిజర్వేషన్లను 29 శాతం నుంచి 50 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారన్నారు. కానీ ప్రభుత్వం కులగణన అంశాన్ని, రిజర్వేషన్ పెంపును పరిగణనలోకి తీసుకోకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లు జనాభా ప్రాతపదికన పెంచే ప్రక్రియ చేపట్టాలని దానికనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. బీసీ లంతా పార్టీలకు, కులాలకు అతీతంగా ఏకమై బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలనే ఆలోచన విరమించుకోవాలని, బీసీ కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్,సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ, సమీర్, మురళి, పాల్గొన్నారు.

## రామోజీ రావు లేని లోటు తీరనిది - టిడిపి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– ఈనాడు మీడియా సంస్థల చైర్మన్ రామోజీ రావు లేని లోటు తీరనిది అని మహబూబాబాద్ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎస్కె అజీమ్ అన్నారు. రామోజీరావు మృతికి టిడిపి ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా టిడిపి నేత ఎస్.కె అజీమ్ మాట్లాడుతూ మీడియా రంగంలో రామోజీరావు సేవలు మరువలేనివన్నారు. నిబద్ధతతో కూడిన పత్రికా విలువలను ఆయన తీసుకొచ్చారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్రను పెంచేందుకు రామోజీరావు గారి చూపిన చొరవ ఆదర్శం అన్నారు. జర్నలిజానికే ఆయన వన్నెతెచ్చారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాసన్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజా రామ్, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాసరావు, కోనేరు రాము తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను దొంగిలించే ముఠాను పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు

**–త్రీ ఆటోలు, కారు, ద్విచక్ర వాహనం స్వాదీనం**



కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్) – జిల్లాలో వాహనాలను దొంగిలించే ముఠాను వన్ టౌన్ పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. సీఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం కొత్తగూడెం బస్ స్టేషన్ సెంటర్లో వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను పోలీస్‌లు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని తెలిపారు. కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది. ఈ ముఠాలో వి.ఎం బంజరు,పెనుబల్లికి చెందిన గోపి, శ్రీను అను వ్యక్తులు చుంచుపల్లిలోని విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు, శివరాం, కొటయ్య, గద్దల శివ, లక్ష్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను, బైకులను, కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు. ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు. వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు. వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. పట్టుబడిన వీరివద్ద నుండి ఒక కారు, మూడు ఆటోలు, ఒక బైకును స్వాదీనం చేసుకోవడమైనదని వెల్లడించారు.

## నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై చర్యలు తీసుకోవాలి

**–సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారులు దళారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గల పలు విత్తనాల షాపులలో లూజు పత్తి విత్తనాలు రైతులు కొనుగోలు చేయవద్దని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు నెంబరు నమోదు చేసుకొని విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా బిల్లు లేకుండా విత్తనాలు అమ్మినట్లు అయితే వారి పైన కఠినమైన చర్యలు అధికారులు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా వ్యాపారస్తులు రైతుల్ని మోసం చేసి విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు నకిలీ అమ్మితే రైతుకి ఎంత నష్టం వస్తుందో అంత నష్టపరిహారం పురుగుమందుల వ్యాపారస్తులు, దళాలు దగ్గర నుంచి ఆ రైతులకు నష్టపరిహారం అధికారులు కచ్చితంగా రైతుకి కట్టించాలని డిమాండ్ చేశారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు బీఆర్ఎస్ అహంకారానికి చెంపపెట్టు

**–సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**–ఎమ్మెల్సీ ఎన్నికల కో–ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ గొంతుకగా మారి ఎన్ని ఇబ్బందులు వచ్చిన వెనుకడుగు వేయకుండా కెసిఆర్ ప్రభుత్వ నిరంకుశ పాలనను, బీఆర్ఎస్ నాయకుల ఆగడాలను నిలదీసిన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి ఆయన్ని ఎమ్మెల్సీగా గెలిపించిన పట్టభద్రులకు, పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి, పొత్తు ధర్మం పాటించి సహకరించిన సిపిఐ, సిపిఎం, టిజెఎస్, టీడీపీ శ్రేణులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కో–ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న విజయంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉందన్నారు. అందరి సమిష్టి కృషి, సహకారంతోనే మల్లన్నకు ఈ విజయం దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల క్షేత్రస్థాయి ప్రచారంతో పాటుగా మిత్రపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు సైతం మల్లన్న గెలుపు కోసం ఎంతో శ్రమించారని కొనియాడారు. పట్టభద్రుల, నిరుద్యోగుల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా మల్లన్న పనిచేస్తారని చెప్పారు.

## తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని తురుమలగూడెం గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుమలగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నారాయణ లలిత కోరారు. గ్రామంలో బడిబాట కార్యక్రమం ర్యాలీగా ఇంటింటికి శనివారం గడప ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, భోజనం, పుస్తకాలు, దుస్తులు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని గ్రామస్తులకు వివరించామన్నారు. గ్రంథాలయం సదుపాయాలు క్రీడా ప్రాంగణం సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ అశ్వాపురం మండల అధ్యక్షుడు ధరావత్ హర్ష పాల్గొన్నారు.



## చట్ట సభల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న

**– మొహమ్మద్ రియాజ్**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) – ఉమ్మడి ఖమ్మం, వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని, ఈ గెలుపు ప్రజల గెలుపు అని తెలంగాణ రాష్ట్ర తీన్మార్ మల్లన్న కమిటీ సభ్యులు మొహమ్మద్ రియాజ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం వారు మాట్లాడుతూ ఎన్ని దుష్ట శక్తులు అడ్డుకున్న, ఇబ్బందులు పెట్టిన పట్టభద్రుల తొ స్వీట్లు తినిపిస్తూ సంబరాలు చేసుకుంటున్న తీన్మార్ మల్లన్న టీం సభ్యులు తీన్మార్ మల్లన్న పై నమ్మకంతో ఓటు వేసి గెలిపించడం శుభ పరిణామన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులపట్ల, ఉద్యోగులపట్ల విద్యార్థులకు మంచిరోజులు వస్తున్నాయని, కన్న కళలు నిజం చేసేందుకు చట్ట సభల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న తన గళం వినిపిస్తారని, నూతన రాజకీయాలను తెలంగాణ ప్రజలు చూస్తారని తెలిపారు. తీన్మార్ మల్లన్న గెలుపుకై పనిచేసిన టీం సభ్యులకు, మల్లన్న అభిమానులకి, ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వాతంత్ర సమరయోధులు 1969 అధ్యక్షులు వి శాంతిరాం, చింతలచెరువు గిరీశం, ఉద్యమకారులు బండి రాజ్ గౌడ్, అజయ్, రజాక్ , కాసుల వెంకట్, బషీర్ సయ్యద్, వెంకట్, గోబ్రా నాయక్, సయ్యద్ షకిల్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

**-ప్రతి ఒక్కరూ చదువుకోవాలి**

**-బంజర గ్రామంలో బడిబాట**



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)- నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆ కుటుంబంలో ఉన్న పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగితేనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ అన్నారు. శనివారం మొరంపల్లి బంజర గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం భాగంగా గ్రామ పురవీధుల్లో గ్రామ పెద్దలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి పిల్లలు పాఠశాలకు వచ్చి చదువుకోవాలని, అందుకు తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను పాఠశాలకి పంపించే విధంగా చొరవ చూపాలన్నారు. మారుమూల పల్లె గ్రామాలలో విద్య కుసుమాలు ఉన్నత స్థాయికి వెళ్లి అనుకున్న లక్ష్యాన్ని సాధించినప్పుడు తన కుటుంబంతో పాటు తమ గ్రామాన్ని కూడా అభివృద్ధి చేసుకోవడానికి విద్య తోడ్పాటు అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు ప్రధానంగా తమ తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. నూటికి నూరు శాతం గ్రామంలో ఉన్న ప్రతి పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి మంచి ప్రయోజకుల తీర్చిదిద్దే సామర్థ్యం తమ ఉపాధ్యాయుల్లో ఉందన్నారు. పాఠశాలలకు మీరు పంపించండి మీ పిల్లల భవిష్యత్ మాది అని తమ తమ చేతుల మీదగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యంగా గ్రామంలో పెద్దలు కూడా ఆసక్తి చూపి పిల్లలు బడికి పంపించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపి బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. గ్రామంలో ఉన్న పాఠశాల పచ్చని వాతావరణంలో ఆహ్లాదకరమైన చెట్ల మధ్య ఆదర్శవంతమైన పాఠశాల భవనంలో ఆరోగ్యంతో విద్యార్థులు చదువులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, ఉమా, సుజాత, రమ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరోమణి, ఉపాధ్యాయులు శంకర్, పద్మ, కృష్ణ, అంగన్వాడి టీచర్లు కృపారాణి, పద్మ, అమ్మ ఆదర్శ్ పాఠశాల చైర్మన్ చేతులు నాగమణి, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)- మండలం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో కరకగూడెం మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేగళ్ల గ్రామ పంచాయతీలోని మదన్నగూడెం చింతలగుంపు గ్రామాల రైతులు, ప్రజల పోడు భూముల సమస్య, కరెంట్ విద్యుత్ సదపాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అక్కడి ప్రజలతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజల పూర్తి సమస్యలను క్లుప్తంగా తెలుసుకొని త్వరలో వారి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా వసంతరావు, ఉప సర్పంచ్ నారాయణ, మండల నాయకులు తోలం నారాయణ, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో మేదరి పవన్ కుమార్ జన్మదిన వేడుకలు

**- బియ్యం, పండ్లు స్వీట్స్ పంపిణీ**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)- సింగరేణి ఎంఎంసి లబ్ధిదారుల సంఘం మణుగూరు ఏరియా అధ్యక్షురాలు మేదరి పద్మ తన కుమారుడు పవన్ జన్మదిన వేడుకలు అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వృద్ధుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తోపాటు ఆశీస్సులు అందజేశారు. వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యాన్ని వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. స్థానిక ఓసి- 2 ,బి-రిలే డంపర్ ఆపరేటర్ జల్లా రమేష్ తన వంతు కర్తవ్యం వృద్ధాశ్రమానికి పాతిక కేజీల బియ్యాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్ పాషా మాట్లాడుతూ దాతల దాతృత్వాన్ని ప్రశంసించారు. రాబోయే వర్షాకాలంలో నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల వృద్ధులు వృద్ధాశ్రమం నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వృద్ధాశ్రమంలో పాతికమంది వరకు పండుటాకులకు ఆశ్రయం కల్పించామని దాతల సహకారంతో నిర్విఘ్నంగా ఈ కార్యక్రమం కొనసాగు తొందని సింగరేణి సేవా సమితి, ఉద్యోగుల సహకారం మరువలేనిదన్నారు. గతంలో సింగరేణి ఆధ్వర్యంలో వైద్యులు నెలకు ఒకసారి వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసే వారని కరోనాతో నిలిచిపోయిన ఉచిత మెడికల్ క్యాంప్ పునరుద్ధరించాలని వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ షేహనాజ్ సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి లబ్ధిదారుల సంఘం అధ్యక్షురాలు మేదరి పద్మ,పావని సామాజిక కార్యకర్త ఏ మంగీలాల్, వెంకటేష్, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మెహరాజ్, భద్రం,వృద్ధులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా పినపాక నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ కార్యాలయంలో ఆ సంఘ నాయకులు స్వీట్లు పంచుకొని బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు వలసాల వెంకట రామారావు, కృష్ణమోహన్, గాండ్ల సురేష్ లు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న చట్టసభల్లో అడుగుపెట్టడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తన గలం, కలం ద్వారా గత ప్రభుత్వంలోని ఎన్నో తప్పులను బయటపెట్టి ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల కనకయ్య, దాచేపల్లి శ్రీనివాస్, ఆవుల సర్వేశ్వరరావు, గాజుల రమేష్, మరి సారంగపాణి, తూపుడి శ్రీనివాస్, జక్కుల రాజబాబు, ఏనుగుల శ్రీనివాస్, మాదాసు సాయిబాబా, బత్తిని రామ్ చందర్, బేతంచర్ల వెంకటేశ్వర్లు, పోట్ల ముత్తయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావు,యూత్ నాయకులు కాట్రగడ్డ సురేందర్ పటేల్, పోట్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని తోగూడెం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు స్వర్గీయ దేవ బత్తిని వెంకటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ వలసాల వెంకట రామారావు, సలుగు శ్రీనివాస్, సచ్చు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలి

**- డాక్టర్ మాలకొండ మంచి హస్తవాసి గలవారు**

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్)-పూర్తి ఏజెన్సీ గ్రామాలైన పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండల కేంద్రంలో ప్రజలకు పేదలకు సాధ్యమైనంత తక్కువ ఖర్చులో మెరుగైన వైద్య సేవలు అందించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం అశోక్ నగర్ లో డాక్టర్ మాల కొండయ్య నూతన హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో మొండి వ్యాధులను నయం చేసి మంచి హస్తవాసి కలవారిగా పేరున్న డాక్టర్ మాలకొండయ్య మణుగూరు కి సుపరిచితులని అలాంటివారు ఇక్కడ గతంలో ఉండి స్వగ్రామానికి వెళ్లి స్థిరపడి మళ్లీ ఇక్కడికి వచ్చి వైద్య సేవలు అందించడం మణుగూరు ప్రజల అదృష్టం అన్నారు. తక్కువ ఖర్చుతో అన్ని వ్యాధులకు చికిత్సలు అందించి అందరివాడిగా పేరు ఉన్న మాలకొండయ్య హాస్పిటల్ మణుగూరులో ప్రారంభం కావడం హర్షించదగిన విషయం అన్నారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడంలో మంచి పేరున్న మాలకొండయ్య అదే రీతిలో పినపాక నియోజకవర్గ ఏజన్సీ పెద ప్రజలకు తన నూతన హాస్పిటల్ లో తక్కువ ఖర్చుతో మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. పూర్తి స్థాయి మెడికల్ షాపు, రక్త పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా బిక్షపతి నిర్వహిస్తున్న మెడికల్ షాపును, రమేష్ రక్త పరీక్ష ల్యాబ్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, శివ, సురేష్, బాబ్ జానీ, సుబ్బారెడ్డి, తరుణ్, తదితరులు ఉన్నారు.

## రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటు

**-రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నయీమ్ ఖురేషి**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- రామోజీరావు మృతి తీరని లోటని రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ 1974 లో విశాఖపట్నంలో ఈనాడు దినపత్రిక ప్రారంభమైందని కొద్ది నెలల్లోనే పత్రిక పెద్ద విజయం సాధించిందన్నారు. రామోజీరావు క్రమంగా తన ఈనాడు సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ తెలుగు రాష్ట్రాల్లో తిరుగులేని శక్తిగా ఎదిగారన్నారు. ఈనాడు ప్రస్థానంలో విజయాలు విజయాల వెనక రామోజీరావు ఉన్నారన్నారు. అలాగే రామోజీ ఫిలిం సిటీలో ప్రపంచస్థాయి సినిమాల నిర్మాణం జరుగుతుందంటే అది రామోజీరావు ఘనతేనన్నారు. ఏ రంగంలో ఉన్న రామోజీరావు విజయాలు సాధిస్తూ ముందుకెళ్లారని, తెలుగు పత్రికారంగానికి దశాబ్దాలుగా ఆయన ఎనలేని సేవలందించారన్నారు. ఆయన మృతి పత్రికా రంగానికే గాక దేశానికి తీరని లోటన్నారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వెంకటేశ్వరుని కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నేడు ఇల్లందులో జరిగే ఇఫ్టు మహాసభను జయప్రదం చేయండి

**- షేక్ యాకూబ్ షావలి.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందులో నేడు జరగబోయే భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టు) 5వ మహ సభ ను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టు) జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావాలి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని జిసిసిలో హమాలీల జనరల్ బాడీ బోళ్ల సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యాకుబ్ షావలి, పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు లోని ఎల్లన్న భవనంలో నిర్వహించబోయే ఇఫ్ట్ హైదరాబాద్ జిల్లా మహ సభను జయప్రదం చేయాలని ఇల్లెందులోని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ప్రారంభ ఉపన్యాసకులుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ఐఎఫ్టి తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ పాల్గొంటారని తెలిపారు .ఈ జనరల్ బాడీ లో హమాలి యూనియన్ నాయకులు బొల్లి రవి మోటార్ సంపత్, భాజ్యా శీను రామారావు రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.




# రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటు

**-టీజెఫ్ జిల్లా అధ్యక్షులు కళ్ళోజి శ్రీనివాస్**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్న్యూస్)- రామోజీరావు మరణం పత్రిక రంగానికి తీరని లోటని టీజెఫ్ జిల్లా అధ్యక్షులు కళ్ళోజి శ్రీనివాస్ అన్నారు.రామోజీరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలియజేసారు.శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో కల్లోజి మాట్లాడారు. 1936 నవంబరు 16 తేదీన చెరుకూరి రామోజీరావు జన్మించారని తెలిపారు.భారతీయ వ్యాపారవేత్తగా, ఈనాడు గ్రూపు సంస్థల అధినేతగా, తెలుగు దినపత్రిక ఈనాడుకు వ్యవస్థాపకుడగా రామోజీరావు పేరుగాంచారన్నారు. అయన స్థాపించిన రామోజీ గ్రూపు ఆధీనంలో ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ ఉందన్నారు. 2016లో భారత ప్రభుత్వం రామోజీని దేశ రెండో అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషణ్ తో సత్కరించిందని తెలిపారు. ఇటువంటి మహనీయుడు మరణం పత్రిక రంగానికి,దేశానికీ తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో టీజెఫ్ జిల్లా కార్యదర్శి షఫీ టెంజు అధ్యక్షులు రవి, కార్యదర్శి నర్సింహా రావు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయనికై లోక్ అదాలత్

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే మార్గదర్శకమని సత్వర న్యాయం కొరకై లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. రాజీమార్గంలో నడిచినవారే సమాజానికి మార్గదర్శకులని వారు అభినందనీయులు అని అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని తెలిపారు. ఎస్బిఐ బ్యాంకు, భద్రాద్రి కొత్తగూడెం వారి సౌజన్యంతో కక్షిదారులకు పులిహోర , మంచినీటి సౌకర్యం ను కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, మెజిస్ట్రేట్లు బి.రామారావు, సాయి శ్రీ, శివ నాయక్, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ న్యాయవాదులు, బ్యాంక్ మేనేజర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 5454 కేసులు పరిష్కారం



కొత్తగూడెంటౌన్, సూర్య(మేజర్న్యూస్) - జాతీయ లోక్ అదాలత్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 5454 కేసులు పరిష్కారం అయ్యాయి.జిల్లా వ్యాప్తంగా పరిష్కారమైన కేసుల వివరాలు.. కొత్తగూడెంలో సివిల్ కేసులు మోటార్ వాహన ప్రమాద 12 కేసులలో రూ 22 లక్షల 45 వేల కు పరిష్కారం అయింది. 3362, క్రిమినల్ కేసులు, 17 సివిల్ కేసులు, 98 పిఎల్ సి కేసులు మొత్తం కొత్తగూడెం నుండి 3379 కేసులు పరిష్కారమైయ్యాయి. అదేవిధంగా ఇల్లందుకు సంభందించి 1సివిల్ కేసు, 452 క్రిమినల్ కేసులు, 27 పిఎల్‌సి కేసులు మొత్తం 453 కేసులు పరిష్కారమైయ్యాయి. భద్రాచలం 1078క్రిమినల్ కేసులు, 40 బ్యాంకు పిఎల్‌సి కేసులు మొత్తం 1118 కేసులు పరిష్కారమైయ్యాయి. మణుగూరు 379 క్రిమినల్ కేసులు పరిష్కారమైయ్యాయి.

## భిక్షంని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం





మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )- మండలపరిధిలోని శేషగిరి నగర్ గ్రామంలో వేముల బిక్షం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుని పూర్తి ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా రంగంలో నూతన ఆవిష్కరణలకు ఆద్యుడు రామోజీరావు

**-దిండిగల రాజేందర్**




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- పత్రికా రంగంలోనే నూతన ఆవిష్కరణలను ప్రారంభించిన ఆద్యుడు చెరుకూరి రామోజీరావు అని ఆయన మరణం పత్రికా రంగానికి, పాత్రికేయ లోకానికి తీరని లోటు అని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ అన్నారు. ఈనాడు, ఈ టివి సంస్థల అధినేత గాను ఆ టీవీ చానల్స్ ను నెంబర్ వన్ స్థానంలో తీసుకొచ్చారని తెలిపారు. పత్రికా రంగంలో 1974 వ సంవత్సరంలో ఈనాడు పత్రికకు అంకురార్పణ జరిపి, మూస పద్ధతులకు స్వస్తి పలికి ఆదివారం అనుబంధం, జిల్లా టాబ్లెయిడ్స్ లాంటి నూతన ఆవిష్కరణలు ప్రవేశపెట్టి అప్పటి యువతరానికి ప్రీతిపాత్రునిగా నిలిచి పత్రికా రంగంలో సంచలనం సృష్టించిన అక్షర సూరీడు చెరుకూరి రామోజీరావు మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృతితో భారత దేశం ఒక విజన్ ఉన్న గొప్ప మేధావిని కోల్పోయిందని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## ప్రభుత్వ స్కూల్ పనులను పర్యవేక్షినుంచి కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్న్యూస్) - మున్సిపల్‌పరిధిలోని 16 వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులు, పెయింటింగ్, టాయిలెట్స్, పనులను కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి పాఠశాల ప్రిన్సిపల్ జరీనాతో కలిసి శనివారం పర్యవేక్షించడం జరిగినది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం కొరకు పిల్లలకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తన వంతు కృషి ఏప్పటికీ ఉంటుందని తెలిపారు.కావున పిల్లల తల్లిదండ్రులు ప్రవేట్ స్కూల్లలో కాకుండా గవర్నమెంట్ స్కూల్లలో విద్యను అభ్యసించే విధంగా చూసుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# రామోజీ రావు మృతికి లాయర్స్ యూనియన్ నివాళి



కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్న్యూస్)- ఈనాడు అధినేత రామోజీ రావు మృతికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తన ప్రగాఢ సంతపాన్ని వ్యక్తం చేసింది. ఏ.ఐ.ఎల్.యూ. తరపున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ యాభై సంవత్సరాల క్రితం విశాఖపట్నంలో ఒక స్థానిక చిన్న పత్రికగా ప్రారంభం అయిన ఈనాడు, నాలుగేళ్ల వ్యవధిలోనే హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం కేంద్రాల నుంచి వెలువడి, లక్ష సర్క్యులేషన్ గలిగిన పత్రికగా అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు.వాడుక భాషలో వార్తలు ముద్రించడం, తాజా వార్తలు తెల్లారేలోపు పాఠకులకు చేర్చడం, వ్యక్తుల పేర్ల ముందు వెనుక అనవసరమైన గౌరవాలను తొలగించడం ఈనాడు ప్రారంభిస్తే, ఆ తరువాత అది జర్నలిజం విధానంగా మారిపోయిందని మక్కడ్ అన్నారు. ఈనాడు తొలి రోజుల్లో వామపక్ష మేధావులను, రచయితలను రామోజీరావు ఈనాడులో రిక్రూట్ చేసుకున్నారని, అభ్యుదయ భావాలతో పాఠకులను ఆకట్టుకుని పత్రికను అనతికాలంలోనే శరవేగంతో అభివృద్ధి చేసే వ్యూహంలో రామోజీరావు సఫలీకృతిలయ్యారని కొనియాడారు. జర్నలిజం స్కూలు స్థాపించి మేలు రకం జర్నలిస్టులను తయారు చేయటంలో, జరనిస్టుల్లో నైతిక ప్రమాణాలను అభివృద్ధి చేయటంలో రామోజీ రావు కృషి చేశారని ఆయన ప్రశంసించారు. కొన్ని మినహాయింపులున్నప్పటికీ తెలుగు జర్నలిజానికి రామోజీరావు సేవలు ప్రశంసనీయమని ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సంతాపం తెలిపిన వారిలో ఏ.ఐ.ఎల్.యూ. కేంద్ర కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కటికం పుల్లయ్య, కిలారు పురుషోత్తమ రావు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పోటాపోటీగా ప్రచారం

**-గెలుపై ఎవరి ధీమా వారిదే**
**- ఈనెల 16న జిల్లా ఆర్య వైశ్య సంఘం ఎన్నికలు**
**-అధ్యక్ష పదవి కోసం పల్లపోతు, దార పోటీ**





కొత్తగూడెంటౌన్, సూర్య(మేజర్న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్య వైశ్య సంఘం ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం ఇరు వర్గాలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సంఘం సభ్యులను కలుసుకొని తమన్ గెలిపించాలంటూ ఎవరికి వారు తిరిగి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ ఏడాది ఏప్రిల్ 28న జరగవలసిన ఎన్నికలను వాయిదా వేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ ఎన్నికల్లో పల్లపోతు వాసుదేవరావు, దార రమేష్ అధ్యక్షా పదవి కోసం తలపడుతున్నారు. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పురష్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు వాయిదా వేసుకోవాలని ఆర్ డి ఓ సూచించిన మేరకు వాయిదా పడ్డాయి. తిరిగి ఈనెల 16వ తేదీన కూలీలైన్ లోని మెడికల్ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ భవన్ లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ నియమించిన ఎన్నికల అధికారి వివరించారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం ఇరువురు అభ్యర్థులు ప్రత్యేకంగా మ్యానిఫెస్టో విడుదల చేయడం జరిగింది. ఈ ఎన్నికల్లో మండలాల నుండి జిల్లా సంఘం ప్రతినిధులుగా ఎన్నికైన 312 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అధ్యక్షా పదవి కోసం ఇరువురు పోటీ పడుతున్నప్పటికీ ఎక్కువ శాతం ఓటర్లు పల్లపోతు వాసుదేవరావు గెలుపు కోసం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.అయితే ప్రచారంలో పాల్గొంటున్న అభ్యర్థులు ప్రతి మండలం లోని తమ తమ బంధు గనం ద్వారా ఓటర్లను ఆకర్షించుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కాగా వాయిదా పడిన ఎన్నికలు నిర్వహించేందుకు మరోసారి ఎన్నికల షెడ్యూలు ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు. అయినప్పటికీ ఎన్నికల షెడ్యూలు వచ్చిందో రాలేదో తెలియదు కానీ బరిలో నిలిచిన అభ్యర్థులు మాత్రం తమ ప్రచార కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో వేచిచూడవలసిందే.

# రామోజీరావు మృతిపట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

అశ్వారావుపేట, సూర్య (మేజర్న్యూస్)-అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ఈనాడు రామోజీరావుకు శనివారం ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు మొగళ్లపు చెన్నకేశవరావు మాట్లాడుతూ ప్రతి మనిషి పుడతాడు చనిపోతాడు కానీ ప్రజల గురించి కూడా ఆలోచించే వ్యక్తులు తక్కువ మంది ఉంటారు అని అందులో రామోజీ రావు ఒకరని అన్నారు. ఆయన ప్రత్యక్షంగా 25 వేల మందికి ఉపాధిని కల్పించినటువంటి వ్యక్తి అని పరోక్షంగా మరెందరికో ఉపాధి కల్పించడమే కాకుండా కష్టపడే ప్రతి వ్యక్తికి ఆ భగవంతుడు మంచి చేస్తాడని నమ్మిన వ్యక్తి ఆ రామోజీ రావు అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జ్యేష్ఠ సత్యనారాయణ చౌదరి, మండల కో ఆప్షన్ సభ్యులు, ఎస్కె పాషా, బాలగంగాధర్, ప్రచార కార్యదర్శి, జల్లిపల్లి దేవరాజు పాల్గొన్నారు.



# అక్షరయోధుడు "రామోజీ రావు"

**-మెగాస్టార్ తో కలిసి రామోజీకి నివాళులర్పించిన నాగా సీతారాములు**



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)- మీడియా దిగ్గజం, ప్రముఖ పారిశ్రామిక వేత్త రామోజీ రావు మృతి తెలుగు రాష్ట్రాల ప్రజలకు తీరనిలోటని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సంతాపం వ్యక్తం చేశారు. రామోజీ ఫిలింసిటీలో మెగాస్టార్ చిరంజీవి తదితర సినీ ప్రముఖులతో కలిసి రామోజీరావు పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలు పెరుగని అక్షర యోధుడు రామోజీరావు జనహితమే తన అభిమతంగా అనుకున్నారనీ జీవితాంతం నిబద్ధతతో పనిచేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు స్ఫూర్తితో పనిచేశారు అని'తెలుగు పత్రికా రంగంలో రామోజీరావు మకుటం లేని మహారాజనీ పత్రికా రంగంలో కొత్త ఒరవడి సృష్టించారనీ, భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారని అభినందించారు. చిత్రసీమ అభివృద్ధికి నిర్మాతగా సహకరించారని అదేవిధంగా తెలుగు నేలపై అతిపెద్ద స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మించారని, రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలుగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాని నాగాసీతారాములు అన్నారు.

# సింగరేణి లాభాల వాటా 35% ప్రకటించాలి

**- సీఎండీ కి వినతిపత్రం అందజేసిన ఐఎన్‌టియూసి సెక్రెటరీ జనరల్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి సంస్థలో 2023-2024 ఆర్థిక సంవత్సరం ముగిసి రెండు నెలలు కావస్తున్నా ఎన్నికల కోడ్ మూలన లాభాల వాటాను ఇప్పటి వరకూ ప్రకటించలేదని ఐఎన్ టియూసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు.ఎన్నికల కోడ్ ముగిసిన నేపధ్యంలో లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని సంస్థ సి ఎండీ బలరాం నాయక్ ను శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో కలసి వినతిపత్రం అందజేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 67.13 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తే 33 వేల కోట్ల బిజినెస్ జరిగి రూ 2222 కోట్ల లాభాలు వచ్చాయని దానిలో 32 % అంటే రూ 711.18 కోట్ల లాభాల వాటా చెల్లించారన్నారు. నూతనంగా సిఎండీగా బలరాం బాధ్యతలు చేపట్టాక ఈ ఆర్థిక సంవత్సరానికి గాను కార్మికులు కష్టపడి రికార్డ్ స్థాయిలో 70.12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారని, అందుకు గాను 37 వేల కోట్ల బిజినెస్ జరిగిందని దీనికి కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉందన్నారు. గతంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డ్ స్థాయిలో ఉత్పత్తి సాధించిన కార్మికుల కోసం ఈ సారి లాభాల వాటా 35 % ప్రకటించాలని జనక్ ప్రసాద్ కోరారని ఐఎన్‌టియూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తెలిపారు.

